# తిరువూరు కోకిలంపాడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రోడ్డు కు నాణ్యత ఉందా ? భారీ వాహనాల భారాన్ని తట్టుకుంటుందా?

**•మండల ప్రజా - సన్న కారు రైతుల సందేహాలు!**

**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ**
**తిరువూరు న్యూస్,జూన్.1**

తిరువూరు,కోకిలంపాడు కోట్ల రూపాయల వ్యయంతో వేసిన రోడ్డుకు నాణ్యత ఉందా భారీ వాహనాలు అదాటికి తట్టుకోగలరా అంటున్న ప్రజా సన్నకలు రైతుల అనుమానాలు.

కోట్ల రూపాయల రహదారి భారీ హెవీ వెహికల్స్ భారాన్ని తట్టుకుంటుందా ?

వరికోతల సీజన్‌లో ఫుల్‌వీల్స్ ట్రాక్టర్ల రాకపోకలతో కోకిలంపాడు రహదారి దృఢత్వంపై అనుమానాలు?

తిరువూరు -- కోకిలంపాడు రహదారిపై ప్రజల్లో చర్చ!

తిరువూరు నుండి కోకిలంపాడు గ్రామానికి వెళ్లే ప్రధాన తారు రహదారి ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఇటీవల నిర్మాణం పూర్తిచేసుకుంది!

దాదాపు ఎనిమిదేళ్లుగా గుంతలమయంగా మారి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన

ఈ రహదారికి చివరకు కోట్ల రూపాయల వ్యయంతో మోక్షం లభించింది!

అయితే రహదారి నిర్మాణం పూర్తయిన కొద్ది రోజులకే నాణ్యతపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి!

ఈ రహదారి పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతానికి కీలక మార్గం కావడంతో ప్రతిరోజూ ట్రాక్టర్లు, ధాన్యం లోడ్ల ఫుల్‌వీల్స్, పంట రవాణా వాహనాలు,భారీ హెవీ వెహికల్స్ సైతం రాకపోకలు సాగిస్తుంటాయి!

ముఖ్యంగా వరికోతలు

నారు నాటు సీజన్ ప్రారంభమైతే టన్నుల కొద్దీ బరువుతో వాహనాల రాకపోకలు మరింత పెరుగుతాయి!

ఇలాంటి పరిస్థితుల్లో

ఈ రహదారి నిజంగా ఆ భారం తట్టుకునేలా నిర్మించారా ?

లేక కేవలం పైపైన తారు వేసి పనులు ముగించారా ?

అన్న అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి!


భారీ వాహనాల భారాన్ని

ఈ రహదారి భరిస్తుందా ?

స్థానికుల సమాచారం ప్రకారం

ఈ మార్గంలో వ్యవసాయ వాహనాలతో పాటు మెటీరియల్ లోడ్లు మోసే భారీ వాహనాలు కూడా తరచుగా తిరుగుతున్నాయి!

ఇప్పటికే కొన్ని చోట్ల రహదారి అంచులు బలహీనంగా







కనిపిస్తుండటంతో,భారీ వాహనాల ఒత్తిడిని

ఈ రహదారి ఎంతకాలం తట్టుకుంటుందోనని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు!

రెండు భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు డ్రైవర్లు రోడ్డు అంచులపైకి వెళ్లాల్సిన పరిస్థితి ఉండటంతో అంచులు పగిలిపడి,తారు పొర కుంగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు!

నిర్మాణ ప్రమాణాలు పాటించారా ?

సాధారణంగా గ్రామీణ ప్రాంత తారు రహదారి నిర్మాణంలో ముందుగా సబ్‌గ్రేడ్ లెవెలింగ్ చేసి, దానిపై గ్రావెల్ లేదా డబ్ల్యూబీఎం (డబ్ల్యూ బి ఎం) పొరను సుమారు 75 మిల్లీమీటర్ల నుంచి 150.మిల్లీమీటర్ల వరకు వేయాలి.

ఆపై మెటల్ పొర,బిటుమెన్ ప్రైమ్ కోట్,చివరగా బిటుమినస్ తారు పొర వేయడం జరుగుతుంది!

కానీ కోకిలంపాడు రహదారిపై ఇరువైపులా వేయాల్సిన మట్టి పూడిక పనులు అనేక చోట్ల పూర్తిస్థాయిలో కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు!

వర్షాకాలంలో నీరు నిలిచిపోతే తారు పొర కుంగిపోవడం, అంచులు చెదిరిపోవడం,కొద్ది రోజుల్లోనే రహదారి మళ్లీ గుంతలమయంగా మారే ప్రమాదం ఉందని ఇంజినీరింగ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు!

వరికోతల సీజన్‌కే రోడ్డు దెబ్బతింటుందా ?

ముఖ్యంగా వరికోతల సమయంలో ధాన్యం లోడ్లతో ట్రాక్టర్లు,ఫుల్‌వీల్స్ నిరంతరం తిరిగితే రహదారి దృఢత్వం కోల్పోయి అక్కడికక్కడే పాడైపోయే పరిస్థితి కూడా ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు!

కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారి ఒకే సీజన్‌కే దెబ్బతింటే ప్రజాధనం వృథా అయినట్టేనని విమర్శలు వినిపిస్తున్నాయి!

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ ?

రోడ్డు నిర్మాణ సమయంలో ఇంజినీరింగ్ అధికారులు ఎక్కడ ఏ కొలతలతో పనులు నిర్వహించారు ?

ఎంత మందంతో గ్రావెల్ వేశారు ?

ఎంత నాణ్యత గల మెటల్ వాడారు ?

బిటుమెన్ ప్రమాణాలు పాటించారా ?

అనే అంశాలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం అనుమానాలను మరింత పెంచుతోంది!

నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి,కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేశారా లేదా అన్నది పరిశీలించాల్సి ఉంది!

కానీ ప్రస్తుతం కాంట్రాక్టర్లు పని పూర్తి చేశామంటూ వెళ్లిపోవడం, అధికారులు కూడా తమ పని ముగిసిందన్నట్టుగా రహదారి వైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉందని స్థానికులు మండిపడుతున్నారు!

ప్రజలు అడుగుతున్న ప్రధాన ప్రశ్నలు?

భారీ హెవీ వెహికల్స్ భారాన్ని

ఈ రహదారి తట్టుకుంటుందా ? రహదారి నిర్మాణంలో నిర్దేశిత మందంతో గ్రావెల్ వేశారా ?

భారీ వాహనాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మాణం చేశారా ?

తారు పొర నిజంగా ప్రమాణాల ప్రకారమే ఉందా ?

నాణ్యతా పరీక్షల నివేదికలు ప్రజలకు వెల్లడిస్తారా?

రహదారి అంచుల బలోపేతానికి చర్యలు తీసుకుంటారా ?

పనులు పూర్తయ్యాక అధికారులు ఎన్ని సార్లు తనిఖీలు నిర్వహించారు ?

వరికోతల సీజన్‌లో భారీ వాహనాలపై నియంత్రణ ఉంటుందా?

ఎనిమిదేళ్ల తర్వాత ప్రజల కలల రహదారి రూపుదిద్దుకున్నప్పటికీ, సరైన పర్యవేక్షణ లేకపోతే అది కొద్ది నెలల్లోనే మళ్లీ గుంతలమయంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు!

ప్రస్తుతం ప్రజలు కోరుకుంటున్నది ఒక్కటే

కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసిన ఈ రహదారి కనీసం నాణ్యతతో నిలవాలి!

సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో నాణ్యతా పరీక్షలు నిర్వహించి,లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని కోరుతున్న ప్రజలు!

# మరో అసోసియేషన్‌పై భగ్గుమన్న సత్యనారాయణ కాలనీవాసులు

**•కాలనీలో మరో సంఘం.. నివాసుల నుంచి తీవ్ర వ్యతిరేకత**

**•ఎన్నికలతో ఏర్పడిన సంఘానికి భిన్నంగా కొత్త అసోసియేషన్ ఏర్పాటుపై అభ్యంతరం**

**•ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని మధుసూదన్ రెడ్డి డిమాండ్**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం, మే 30:**

నాగారం డివిజన్‌లోని సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవహారం వివాదానికి దారితీసింది. ఇప్పటికే ఎన్నికల ద్వారా ఏర్పడిన అసోసియేషన్ ఉండగా,



మరో అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ అధ్యక్షుడు రెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించిన అనంతరం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి అసోసియేషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కాలనీ అభివృద్ధే లక్ష్యమైతే కొత్తగా ఏర్పాటైన అసోసియేషన్ కూడా ఎన్నికలు నిర్వహించి అందరికీ పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

సత్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు ప్రకటించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ పెద్దలను సంప్రదించగా, ఆ కార్యక్రమంతో తమకు ఎలాంటి సంబంధం లేదని వారు తెలిపినట్లు పేర్కొన్నారు. కాలనీ ప్రయోజనాల కోసం పనిచేయాలనుకునే వారు ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల్లో గెలిచిన వారిని అందరూ గౌరవిస్తారని మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు రోడ్డు నంబర్--5లో నిర్వహించనున్న సమావేశానికి కాలనీ పెద్దలు, వివిధ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

అనుమతి లేకుండా వేర్వేరుగా అసోసియేషన్లు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రతి రోడ్డుకు ఒక అసోసియేషన్ ఏర్పడే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో నెలకొన్న ఈ వివాదం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రిటైర్డ్ పోలీసుల సేవలు ఆదర్శప్రాయం:

**•సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్**

**సైబరాబాద్ మన మహతి న్యూస్ మే 30:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన 12 మంది పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ, రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ, పదవీ విరమణ పొందుతున్న పోలీసు సిబ్బందిలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మిన్ ఎం. ఫజ్లూర్ రెహమాన్, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ జి. రామ్‌చందర్, చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ ఎం. నరసింహారెడ్డి, జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్‌ఐ కమల్ గౌరీ సయ్యద్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్‌ఐ ఎం.డి. సర్దార్ బేగ్, మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్‌ఐ ఎం. నారాయణ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్‌ఎస్‌ఐలు ఎస్. నాగభూషణం, బి. రమేష్, ఎం. సుధాకర్ రెడ్డి, పి. లక్ష్మయ్య, బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. హుస్సేన్ పీరా మరియు శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ ఉన్నారు. వీరు తమ సుదీర్ఘ సేవా కాలంలో పోలీసు శాఖకు విశేష సేవలందించి ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు.



సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా భావానికి మాత్రం ముగింపు కాదని అన్నారు. పోలీస్ శాఖ అభివృద్ధికి, ప్రజల భద్రతకు తమ వంతు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో తన విధులను నిర్వర్తించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చిన రిటైర్డ్ పోలీసు సిబ్బంది సేవలు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

పోలీస్ ఉద్యోగం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని, ఆ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో కీలకమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే తమ సుదీర్ఘ అనుభవాన్ని, విలువైన పరిజ్ఞానాన్ని యువ పోలీసు సిబ్బందితో పంచుకుంటూ, వారి వృత్తి నైపుణ్యాల పెంపొందనకు తోడ్పడాలని, పోలీసు శాఖకు అవసరమైన సందర్భాల్లో భవిష్యత్తులో కూడా తమ సహకారం అందించాలని కోరారు. రిటైర్డ్ సిబ్బందికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఓ వెంకట్ రెడ్డి, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ అభివృద్ధియే మా ముఖ్య అజెండా: కౌకుట్ల జీవన్ రెడ్డి

**•పలు డ్రైనేజీ అభివృద్ధి పనుల నిమిత్తం జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం**

**•సానుకూలంగా స్పందించిన జెడ్సీ రాధికా గుప్తా**

**•వర్షాకాలానికి ముందే డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ మురుగునీటి పారుదల పనులను వేగవంతం చేయాలని అధికారులకు విజ్ఞప్తి**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం మే 30:**

నాగారం డివిజన్ వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్య అజెండాగా పనిచేస్తున్నట్లు కౌకుట్ల జీవన్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం శనివారం ఆయన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో అత్యవసరంగా చేపట్టాల్సిన పలు డ్రైనేజీ నిర్మాణ, భూగర్భ మురుగునీటి పారుదల (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌కు సమగ్రమైన వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీవాసులు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు జెడ్సీ దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై జోనల్ కమిషనర్ రాధికా గుప్తా సానుకూలంగా స్పందించారు. నాగారం డివిజన్‌లోని డ్రైనేజీ సమస్యల తీవ్రతను అర్థం చేసుకున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిపాదించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పరిశీలించి, నిధుల మంజూరుతో పాటు పనులు వేగంగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట -- అంగన్‌వాడి బాట" ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహణ

**•ప్రథమ తరగతిలో చేరనున్న చిన్నారులకు విద్యారంభ్ సర్టిఫికెట్ల ప్రదానం -- తల్లిదండ్రులకు అవగాహన**

**•బాలల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: జిల్లా సంక్షేమ అధికారి శారద**





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మే 30**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నాగారం సెక్టార్‌లోని నర్సంపల్లిలో "అమ్మ మాట -- అంగన్‌వాడి బాట" పేరుతో ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ-స్కూల్ విద్య పూర్తిచేసి ప్రథమ తరగతిలో ప్రవేశిస్తున్న చిన్నారులకు "విద్యారంభ్ సర్టిఫికెట్లు" అందజేశారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ప్రాముఖ్యత, ప్రాథమిక విద్య అవసరం, బాలల సమగ్ర అభివృద్ధిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

అంగన్‌వాడి కేంద్రాల ద్వారా బాలల నమోదు పెంపు, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అందించడం, ప్రతి చిన్నారికి విద్య అందేలా ప్రోత్సహించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం, పరిశుభ్రత, మానసిక, శారీరక అభివృద్ధిపై శిక్షణలు కూడా అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో సెక్టార్, ప్రాజెక్టు స్థాయిలో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# తిరువూరు పట్టణం మరియు మండల కేంద్రాల్లో అడుగడుగున అక్రమాలు - ముఖ్యమంత్రి వారి ఆశయాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు





•ముఖ్యమంత్రి వారు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోపోతే!
•రానున్న రోజుల్లో నియోజకవర్గమంతా అవినీతి అక్రమాల మయవానికి చేరుతుంది!
•ఆ ఎఫెక్ట్ చంద్రబాబునాయుడు వారి మీద పడకూడదని!
•ఈ మంచి కూటమి ప్రభుత్వం లో ఉన్న అధినేత చంద్రబాబు నాయుడు వారికి!
•విజ్ఞప్తి చేసిన

## ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత్త, మెహర్ బాబా వాసం!

మన మహతిప్రతినిధి:భ్రమరాంబ
తిరువూరు న్యూస్,జూన్.1

తిరువూరు పట్టణం మరియు మండల కేంద్రాల్లో కూటమీ ముసుగుతో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు నాయకుల అవినీతి అక్రమాలు.

అక్రమ దారులకు సహకరిస్తున్న అధికారులు!
ఒకటి కాదు రెండు కాదు అణువణువునా అక్రమాలే!

తిరువూరు నగర పంచాయతీ తంగళ్ళబీడులో ప్రభుత్వాలు ప్రజల ప్రజలకు ఇచ్చిన ప్రాపర్టీని

ఆక్రమించుకొని అక్రమంగా గుడి నిర్మాణాలను నిర్మిస్తూ ఉంటే అధికారులకు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు పై స్పందించకపోగా అక్కడ కట్టడాలు లేవని తప్పుడు నివేదికను అందించిన కొందరు అధికారులు అయితే మరికొందరు నీ మీద కేసులు బనాయిస్తామని బెదిరిస్తున్న డివిజనల్ ఉన్నతాధికారులు మరికొందరు అదే విధంగా గంపలగూడెం మండలంలో దళిత భూములను కబ్జా చేసినటువంటి అగ్రవర్ణాలపై ఫిర్యాదు చేసి సంవత్సరాలు సంవత్సరాలు కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ కార్యాల చుట్టూ తిరిగిన మసీజేసీ మారేడు కాయను చేసి దళిత మహిళను భయభ్రాంతులకు గురిచేసిన తాసిల్దార్ అదేవిధంగా ఏ.కొండూరు మండలంలో పేద సన్నకారు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన విధివిధానాలతో కొద్ది భూములకు మట్టి తోలకాల తోలుకోవడానికి ప్రభుత్వాలు పర్మిషన్ ఇస్తుంటే ఏ.కొండూరు మండలంలో మాత్రం భూస్వాములకు కూటమి ముసుగుతో కమర్షియల్ గా మట్టి ఒప్పందాలపై మండల రెవెన్యూ అధికారి కాదన్నా.

ఇరిగేషన్ మరియు డివిజనల్ లో ఉన్న ఒక అధికారి కమర్షియల్ మట్టి తోలకాలకు సహకరిస్తూ పర్మిషన్ ఇచ్చినటువంటి వైనం.

మరోవైపు తిరువూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు ఉన్న అధికారి బదిలీపై వెళితే మరల ఎటువంటి ఆదేశాలు లేకుండానే వచ్చి హల్చల్ సృష్టిస్తున్నటువంటి వైనం ఒకవైపు ఈ మంచి కూ టమీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారు తపన పడుతూ ఉంటే నియోజకవర్గ మండల కేంద్రాల్లో మాత్రం ఈ కూటమి కొందరు నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు.

ఈ కూటమి ముసుగులో అక్రమాలు చేస్తున్న కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు పై అటువంటి వారికి సహకరిస్తున్న అధికారులపై ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారు చర్యలు తీసుకోపోతే రానున్న రోజుల్లో నియోజకవర్గం లో అవినీతి అక్రమాలు పుట్టగొడుగుల పుట్టుకొస్తాయని చంద్రబాబు నాయుడు వారికి ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసిన ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజిక వేత్త,మెహర్ బాబా

# భారతీయ గ్రామీణ దాక కర్మ చారి సాంగ్ రాష్ట్ర అధ్యక్షులు వినయ్ సుధర్ ..

మన.మహతి న్యూస్ నారాయణపేట

గోశాల నందు భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ గారికి సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ గత పది సంవత్సరాల నుండి గోశాల ద్వారా ఎన్నో మందికి గిరి ఆవులని ఉచితంగా దానమిచ్చి ప్రోత్సహించినందుకు శాలువతో సన్మానించడం జరిగినది ఈ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయము ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాన్ని పండిచ్చుటలో గోమాత పాత్ర భూమాతకు ఎంతో అవసరం ఉన్నందున గోవుసంతతులను పరిరక్షించుకొని పాలు పెరుగు వెన్న గోమూత్రము గోమయము ద్వారా ఎన్నో ప్రయోజనాలు కాపాడుకుట మన వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు గా ఉంటుంది ఇట్టి గొప్ప అవకాశం కూరగాయల రైతులు సద్వినియోగం చేసుకొని భూ సారాన్ని పెంచుకొని అధిక ఆహార ఉత్పత్తులను పెంచి ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిద్దాం రసాయనిక ఎరువులని తక్కువ చేయుటకు మంచి మార్గము అసలే భూమి రసాయనాల ద్వారా చెడిపోతున్నది కాబట్టి భూసారని పెంచి అధిక ఉత్పత్తులకు సహకరించాలని రైతులకు ఎన్నో విధాల



సహకరించి గోవులు కోడలు ఉచితంగా ఇచ్చినందుకు వెంకోబ కి నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్న అని నారాయణపేటకు వచ్చిన సందర్భంగా తెలియపరచడం ఈ యొక్క కార్యక్రమంలో పగిడి మారి నరసింహారెడ్డి కురువ మల్లేష్ ధన్వాడ బాలస్వామి, మాల్యాతాండ మల్లేష్ నందిని రాములు ముందే కోడు సురేష్ నర్వ మండల్ కోస్గి కావలి కృష్ణయ్య పగిడి మారి రైతాంగం పాల్గొనడం జరిగినది రసాయనకేరువుల ద్వారా భూమి నష్టపోతుందని కూరగాయల రైతులు ఆర్గానిక్ సేంద్రియ వ్యవసాయం చేయాలని నిర్ణయంతో అప్పిరెడ్డిపల్లె శీలం మంట మాట్లాడుతూ సాగుకు సమాయత్తమౌతున్న సందర్భంగా కూరగాయల నార్లు ప్రభుత్వము మా గ్రామానికి ఉచితంగా ఇవ్వాలని రైతులు ముందుకు వస్తున్న సందర్భంగా ముందు ముందుగా నాటుకుంటే పండిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుంది రైతుకు నష్టం కాకుండా ఉంటుంది సమావేశంలో తెలపడం జరిగింది ఇట్టి విషయాన్ని ఓబులాపురం మహిపాల్ రెడ్డి జిల్లా అధికారుల సూచన మేరకు కూరగాయ విత్తనాలు మరియు నార్లు ప్రజలకు అందుబాటులో ఇవ్వాలని హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఉద్యాన శాఖ వారికి ఉట్కూరు నారాయణపేట దామరగిద్ద రైతుల సమావేశము నందు తెలపడం జరిగింది ఇందులో భాగంగా శీలం మానికి రెడ్డి భారతీయ కిసాన్ సాంగ్ మాజీ గ్రామ అధ్యక్షులు గవినోల సంజీవ్ రెడ్డి,ఉడుముల గిద్ద పెద్దింటి నాగప్ప సజనాపురం మంగలి నరసప్ప పడిమరి నరసింహారెడ్డి కురువ మల్లేష్ జిల్లా బి కే ఎస్ కోశాధికారి పటేల్ రంగారెడ్డి తదితరులు ఈరోజు సమావేశమై ఉన్నారు

# ఆంజనేయ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు...

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణ పేట

జిల్లా ఊటుకుర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శ్రీ వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి ఆలయ హుండీ ఆదాయాన్ని శనివారం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొరోల్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో లెక్కించారు.గత మూడు నెలల కాలానికి గాను శనివారం విప్పిన హుండీ లెక్కింపు ద్వారా స్వామి వారికి మొత్తం రూ.29,640 నగదు ఆదాయం వచ్చినట్లు కమిటీ సభ్యులు మహేష్ గౌడ్ తెలిపారు.నగదు తో పాటు భక్తులు స్వామి వారికి మొక్కుబడిగా సమర్పించిన కానుకల్లో వెండి ప్రతిమలు



కూడా ఉన్నట్లు తెలిపారు.విగ్రహ పునః ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలు,శుభముహూర్తాల నేపథ్యంలో స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని దీంతో భక్తులు కానుకలు సమర్పించారని ఆలయ పూజారి నరసింహ చారి జోషి తెలిపారు.హుండీ లెక్కింపు కూడా అత్యంత పారదర్శకంగా సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, కాటం నర్సింహులు గౌడ్, ఉప్పు అంజనేయులు, గుడిసె శేఖర్,వెంకప్ప గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు చారి,పోలీస్ హన్మిరెడ్డి,నిమ్మకాయల శ్రీనివాస్,కుక్కలి వెంకటప్ప,రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరిక ప్రేమ్ చంద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్య నాయకులు బంధుమిత్రులు

•బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, జవహర్ లాల్ నాయక్,





రవినాథ్,రవీందర్, రాజు నాయక్,

హనుమకొండ జిల్లా మే 30 న్యూస్

హనుమకొండ జిల్లా పోచమ్మ కుంట నివాసం లో ఈరోజు పోరిక ప్రేమ్ చంద్ రిటైర్డ్ హిందీ పండిట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ గారి కి శ్రద్ధాంజలి అనురాగం,ఆప్యాయత, మంచితనానికి మారుతీరుగా నిలిచిన మీ మరణం తీరనిలోటు మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనే ఉంటాయి మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ మీ బంధుమిత్రులు ముఖ్య నాయకులు పాల్గొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, జవహర్ లాల్ నాయక్, డి.ఎస్.పి కరంచంద్, పోరిక రవి నాథ్, రవీందర్ నాయక్, లావుడియా రాజు నాయక్ నారాయణ సింగ్, నందా నాయక్, ప్రవీణ్ కుమార్, భూక్య శ్రావణ్ కుమార్ అజ్మీర రవీందర్ నాయక్, సర్పంచ్ అమృనాయక్, విజయ్, మరియు బంధుమిత్రులు పోచమ్మ కుంట వారి నివాసంలో బంధుమిత్రులు ముఖ్య నాయకులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బంధుమిత్రులు నాయకులు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ శాశ్వత భవనానికి చర్యలు ముమ్మారం

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణ పేట



జిల్లా మక్తల్ పట్టణంలో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనానికి అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు... పంచాయతీరాజ్ అధికారులు బస్టాండ్ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద పూర్తిగా కొలతలు తీసుకొని, ఆవరణ స్థలం ఇతర అన్ని పరిశీలించారు. దీంతోపాటు డిగ్రీ కాలేజీ భవనం నుంచి శాశ్వత దారి కోసం స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనం కోసం మంత్రి వాకిటి శ్రీహరి ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ప్రతిపాదించారని, అక్కడ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకు తరలించి బస్టాండ్ సమీపంలో ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు పూర్తి అనుకూలంగా ఉంటుందని ప్రతిపాదించారని అన్నారు. రాబోయే రోజుల్లో డిగ్రీ కాలేజ్ తోపాటు పీజీ కాలేజ్ సైతం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అందరూ తగినట్లుగా ఒకసారి భవన నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యల రూపొందించినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో పీఆర్ ఏఈ అరుణ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ కోఆప్షన్ నెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం తదితరులు ఉన్నారు

# గుట్టపై చర్చి రోడ్డుకు కరెంట్ స్తంభాలు -- సర్పంచ్ హామీ నెరవేర్పు

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి



లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టపై చర్చి రోడ్డులో ఎన్నో సంవత్సరాలుగా కరెంట్ స్తంభాలు, వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో గెలిచిన వెంటనే కరెంట్ స్తంభాలు వేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు హమాలీ కాలనీ సర్పంచ్ గుగులోత్ ప్రేమేందర్ నాయక్ ఎలక్ట్రికల్ శాఖ అధికారులతో మాట్లాడి నేడు స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, గ్రామ పెద్దలు మల్లు జ్యోతిబసు, లైన్‌మన్ రాధాకృష్ణ, తోట రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. తమ వీధిలో కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నందుకు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలే మార్గం : కే బ్రహ్మాచారి

మన మహతి న్యూస్ కొత్తగూడెం



సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 1970లో ఆవిర్భవించిన సిఐటియు కనీస వేతనాలు, ఎనిమిది గంటల పని విధానం, కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ దేశంలో అగ్రగామి కార్మిక సంఘంగా నిలిచిందన్నారు.

ధరల పెరుగుదల, కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధనకు సంఘటిత, అసంఘటిత కార్మికులంతా సిఐటియు ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ, సామ్యూల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మందా నాగకృష్ణతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం.

మన మహతి న్యూస్ ప్రతినిధి.

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం సమావేశపు మందిరంలో శనివారం ఉద్యోగ విరమణ పొందిన జిల్లా కోశాధికారి హరిప్రసాద్ కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు నరసింహ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిషేర్ కృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు బాలరాజ్ జిల్లా నాయకులు సీతారాములు అంజయ్య నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ విష్ణు భరత్ కుమార్ తిరుపతి నాయక్ రాములు తదితరులు పాల్గొన్నారు



